




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 28 | జూలై | 2026 | పేజీలు: 08


> కాసులిస్తే అక్రమాలకు అంతే ఉండదు.మచ్చుకు కొన్నింటికి అనుమతి పొంది బహుళ అంతస్థుల నిర్మాణం. శేరిలింగంపల్లి 49 సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అనుమతికి మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్న వారు ఇచ్చే ముడుపులు తీసుకొని చేతులు దులుపు కున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇక ఇది తమ పని కాదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటివి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోనీ రాఘవేంద్ర కాలని, రాజరాజేశ్వరి కాలని, శ్రీరామ్ నగర్ ఏ.బి.సి బ్లాకులు, గచ్చిబౌలి, అంజయ్య నగర్, రోలింగ్ హిల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల దారులకు అండగా నిలుస్తున్న అధికారుల పై నిఘా ఉండాలని ప్రజలు అంటున్నారు. ఇలాంటి అడ్డదారిలో డబ్బులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అనుమతులు కొన్ని అంతస్తులు లెక్కలేనన్ని

## చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు

## సీజింగ్ పేరుతో ఫిర్యాదు దారుల కళ్ళుగప్పి నిర్మాణాలు పూర్తి



**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి :** కాసులిస్తే అక్రమాలకు అంతే ఉండదు.మచ్చుకు కొన్నింటికి అనుమతి పొంది బహుళ అంతస్థుల నిర్మాణం. శేరిలింగంపల్లి 49 సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అనుమతికి మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్న వారు ఇచ్చే ముడుపులు తీసుకొని చేతులు దులుపు కున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇక ఇది తమ పని కాదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటివి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోనీ రాఘవేంద్ర కాలని, రాజరాజేశ్వరి కాలని, శ్రీరామ్ నగర్ ఏ.బి.సి బ్లాకులు, గచ్చిబౌలి, అంజయ్య నగర్, రోలింగ్ హిల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల దారులకు అండగా నిలుస్తున్న అధికారుల పై నిఘా ఉండాలని ప్రజలు అంటున్నారు. ఇలాంటి అడ్డదారిలో డబ్బులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ..మిగతా 2లో

# స్నేహ బంధం మానవత్వం

### తోటి కానిస్టేబుల్ కుటుంబానికి రూ. 1.49 లక్షల సాయం

### తోటి మిత్రుడికి తోడుగా '2007 బ్యాచ్' పోలీసుల ఉదారత!

### ఆపదలో ఆదుకున్న స్నేహం

### దివంగత కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల బాసట



**కొత్తగూడెం, అక్షిత న్యూస్:** విధి నిర్వహణలోనే కాకుండా తోటి ఉద్యోగి కష్టంలోనూ తామున్నామంటూ 2007 విడత (బ్యాచ్) ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బంది తమ ఉదారతను ..మిగతా 2లో

# విద్యార్థులకు పోషకాహార బ్రేక్ ఫాస్ట్





### సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్

### సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** మధిరలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

# అగ్నికి ఆహుతి పట్టించుకోరెవరు ?


### చెర్వుగట్టు పుణ్యక్షేత్రంలో భద్రత ఉందా??

### అగ్ని ప్రమాదంతో అధికార యంత్రాంగం మేల్కొంటుందా!!

### ప్రతి నెల అమావాస్యకు లక్ష మంది భక్తుల దర్శనం

### గతంలో గట్టుపైన స్వామివారి బ్రహ్మోత్సవాల్లో గట్టుపై అగ్ని ప్రమాదం

2







# "ఏం జేస్తరో చేయండి మా పెద్దిని కాపాడండి"

### వైద్యులను చేతులెత్తి వేడుకున్న కేసీఆర్

### గుండె చెదరొద్దు ధైర్యంగా ఉండండి

### కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కేసీఆర్

### పెద్దికి అందుతున్న అత్యున్నత చికిత్సపై ఆరా

**వరంగల్, అక్షిత బ్యూరో:** గుండె పోటుతో తీవ్ర అస్వస్థతతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమవారం ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులతో ..మిగతా 2లో

# విద్యార్థులకు పోషకాహార బ్రేక్ పాస్ట్

**మొదటి పేజీ తరువాయి...**

అల్పాహార కార్యక్రమం భవిష్యత్‌లో దిగ్విజయంగా ముందుకు సాగాలని జరిపించిన నృసింహ మహా యాగంలో పాల్గొన్న అనంతరం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటుగా అందించే మిల్క్ యూనిట్ ను ప్రారంభించారు. అల్పాహారం తయారు చేసే యంత్రాలను కూరగాయలాంజ్ శుద్ధిచేసే మెషీనరీని ఇతర అన్ని రకాల ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు.

విద్యార్థులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అల్పాహారం చేశారు. ఇడ్లి పొంగల్ ఉప్మా పూరీ రాగి ఇడ్లి ఇతర వంటకాలను ఆయన రుచి చూసారు. అల్పాహారం సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థులకు ఇడ్లీలు ఇతర వంటకాలను వడ్డించారు. భట్టి విక్రమార్క వడ్డించే సమయంలో ఆయనతో మాట్లాడేందుకు చేయిని కలిపేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని చూపారు. అనంతరం వివిధ పాఠశాలలకు అల్పాహారాన్ని అందించే వాహనాలను ఉప ముఖ్యమంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సభ ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విద్యార్థులంతా ముక్తకంఠంతో పాడడంతో సభ వాతావరణం ఉద్వేగంగా ఉత్సాహంగా మారింది. వేదిక మీదున్న ఉప ముఖ్యమంత్రి చిన్నారుల ఉత్సహాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# స్నేహ బంధం మానవత్వం

**మొదటి పేజీ తరువాయి...**

చాటుకున్నారు. టేకులపల్లి మండలం, కుంటల గ్రామానికి చెందిన తౌలం నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా ఏఆర్ కానిస్టేబుల్‌గా సేవలందిస్తూ, నెల రోజుల క్రితం తీవ్ర అనారోగ్య సమస్యలతో అకస్మాత్తుగా కన్నుమూశారు.

ఈ విషాద వార్త తెలుసుకున్న ఆయన సహచరులు, 2007 విడతకు చెందిన తోటి కానిస్టేబుళ్లు వెంటనే స్పందించారు. నాగేశ్వరరావు కుటుంబానికి బాసటగా నిలవాలనే సంకల్పంతో తమ విడత సభ్యులందరి నుండి విరాళాలు సేకరించి, రూ. 1,49,000/- (లక్షా నలభై తొమ్మిది వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు.

ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ... “నాగేశ్వరరావు కర్తవ్య నిష్ట కలిగిన పోలీసు అధికారి మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తి. ఆయన అకాల మరణం మా అందరికీ తీరని లోటు. ఎంత డబ్బు ఇచ్చినప్పటికీ ఆయన పూడ్చ లేము, కానీ వారి కుటుంబానికి మేమున్నామనే ధైర్యాన్ని ఇవ్వడానికే ఈ చిన్న సహాయం చేశాం” అని భావోద్వేగంతో తెలిపారు. ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన 2007 విడత మిత్రుల మానవతా దృక్పథాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్థానికులు విశేషంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో 2007 విడత మిత్రులు ఎం. చంద్రశేఖర్, శామ్, లక్ష్మణ్ స్వామి, వెంకటేశ్వర్లు, రామారావు, రమేష్, గోపాల్, శేఖర్ లతో పాటు సూర్యాపేట జిల్లా నుండి ప్రత్యేకంగా వచ్చిన కే. నాగరాజు, టీ. మధు మోహన్ ఇతర తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# “ఏం జేస్తరో చేయండి మా పెద్దిని కాపాడండి”

**మొదటి పేజీ తరువాయి...**

సుదీర్ఘంగా చర్చించి చికిత్స వివరాలు తెలుసుకున్న ఆయన, “ఏం జేస్తరో చేయండి... మా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడండి” అంటూ చేతులెత్తి నమస్కరిస్తూ వైద్యులను వేడుకున్నారు.

**కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన కేసీఆర్**

దాదాపు 45 నిమిషాల పాటు ఆసుపత్రిలో ఉన్న కేసీఆర్, ఐసీయూలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులతో కలిసి చికిత్స విధానంపై సమగ్రంగా ఆరా తీశారు. అవసరమైన ఏ సహాయం కావాలన్నా పార్టీ తరఫున అందిస్తామని, ఖర్చుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. వైద్యులు కేసీఆర్ కు వివరాలు తెలియజేస్తూ, పెద్ది సుదర్శన్ రెడ్డికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచస్థాయి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అవసరమైతే విదేశాల్లోని నిపుణుల సలహాలను కూడా తీసుకుంటున్నామని చెప్పారు. గుండె, ఊపిరితిత్తులు సహా ఇతర అవయవాలు స్పందిస్తున్నప్పటికీ, మెదడు పూర్తిగా స్పందించడానికి మరో 48 గంటలు పట్టే అవకాశం ఉందని వివరించారు.

# అనుమతులు కొన్ని అంతస్తులు లెక్కలేనన్ని

**మొదటి పేజీ తరువాయి...**

కోరుతున్నారు. ఇంత బహిరంగంగా నిర్మాణం జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తాజా మాజీ కార్పొరేటర్ బంధువు, మరికొందరు అనుచరులు అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టినా చర్యలు ఉండవు. ఎందుకంటే మా వెనకాల ప్రజాప్రతినిధి ఉన్నాడనే భరోసా నో లేక అధికారులు ఏమి చేయ లేరు అనే ధీమా తెలియదు కానీ అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు.

**మమ్మేల్నెవరూ ఆపేది ?**

ఏది చేసినా ? ఎంత చేసినా మమ్మేల్నెవరురా ఆపేది అంటూ ఓ సినిమా పాటను తలపించే విధంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఎన్నో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పిర్యాదులు చేసిన ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవడంలో ఎన్ని లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్ లను ఏర్పాటు చేసి



అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేస్తే తప్పా వీరికి అడ్డుకట్ట వేయలేరని సాధారణ ప్రజలు పేర్కొంటున్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో కింది స్థాయి సిబ్బంది బిల్డర్ లకి లోపల పనులు లేట్ గా చేసుకున్న బయట ప్లాస్టింగ్ పనులు చేసుకుని సున్నలేసుకొండనీ సలహాలు ఇవ్వడం గమనార్హం.

**అన్ని ఆటంకాలే !**

కాలనీల్లో మౌళిక వసతులు అంటే రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు పైపులైన్ లు వేయడం కోసం అక్కడ నివసిస్తున్న ప్రజలను అంచనా వేసి పైప్ లైన్లు వేస్తారు. కానీ ఇలా అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టడం వల్ల జనాలు పెరిగిపోవడం తో వేసిన డ్రైనేజీ, త్రాగు నీరు సరిపోవడం లేదు. నిర్మాణ సామాగ్రి ఇసుక, కంకర, సిమెంట్ తీసుకువచ్చిన భారీ వాహనాల వల్ల రోడ్లు పడవుతున్నాయి. దీంతో ప్రజలు ట్రాఫిక్ జామ్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నిత్యం పొంగి పొర్లి తీవ్ర దుర్గంధం వల్ల ప్రజలకి అసౌకర్యంగాను , అనారోగ్యం కి కూడా గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలకు ఉపక్రమించపోతే ఫిర్యాదు దారులపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# అగ్నికి ఆహుతి పట్టించుకోరెవరు

**చెర్వుగట్టు పుణ్యక్షేత్రంలో భద్రత ఉందా??**

**అగ్ని ప్రమాదంతో అధికార యంత్రాంగం మేల్కొంటుందా!!**

**ప్రతి నెల అమావాస్యకు లక్ష మంది భక్తుల దర్శనం**

**గతంలో గట్టుపైన స్వామివారి బ్రహ్మోత్సవాల్లో గట్టుపై అగ్ని ప్రమాదం**

**సంవత్సరానికి 5 లక్షల నుండి 12 లక్షల వరకు టెండర్ ద్వారా గ్రామ పంచాయతీకి చెల్లిస్తున్న వ్యాపారస్తులు**

**అగ్ని ప్రమాదం జరిగితే దుకాణాలకు నీటి వసతి ఏర్పాటు చేయని అధికారులు**

**నిర్లక్ష్య నీడలో అధికార యంత్రాంగం**



**నార్కట్ పల్లి, అక్షిత న్యూస్ :** అగ్నికి ఆహుతి అయిన పట్టించుకోట్లే. అటు పంచాయతీ అధికారులు, పాలక మండలి సభ్యులు, అధికారులు పట్టించుకోని పరిస్థితి. మంటలు ఆర్పేందుకు చర్యలు లేవు. ప్రమాదాలకు తావివ్వకుండా పటిష్ట చర్యలు లేవు. చెర్వుగట్టు వద్ద అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి గట్టు కింద నంది విగ్రహం గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో దగ్గర ఒక బొమ్మల దుకాణం నుంచి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఒక దుకాణం నుంచి షార్ట్ సర్క్యూట్ అయి అక్కడ ఉన్న రెండు దుకాణాల్లో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మంటల ఉధృతికి పక్కనే ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరడంతో లోపల ఉన్న పలు కీలక దస్త్రాలు ఆహుతయ్యాయి అగ్ని ప్రమాదం జరిగిన గంట సేపటికి 3 ఫైర్ ఇంజన్ సాయంతో గంటల తరబడి శ్రమించి మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. అంతకు ముందు మంటలు అదుపు చేయలేకపోయారు. స్థానికులు ఎందుకంటే అక్కడ మొత్తం ప్లాస్టిక్ మెటీరియల్ ఉంటుంది. కాబట్టి మంటలు వేగంగా వ్యాపించాయి. రాజ్యలక్ష్మి అనే ఒక దుకాణం దారు తన కూతురు పెళ్లి కోసం రూ.40 లక్షల రూపాయల నగదు అలాగే 30 తులాల బంగారం షాప్ లో పెట్టుకుంటే మొత్తం అగ్నికి ఆహుతి అయిపోయాయి. చెర్వుగట్టులో అధికారులు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం పొంచి అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని ప్రజలు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం రూ 5 లక్షల నుండి 12 లక్షల వరకు లీజు ద్వారా గ్రామ పంచాయతీకి డబ్బులు చెల్లిస్తున్న దుకాణం దారుల వారికి అగ్ని ప్రమాదం జరిగితే ఆర్పడానికి గ్రామపంచాయతీ ఎలాంటి నీటి వసతి ఏర్పాటు చేయకపోవడం విడ్డూరం ఉంది. ఇలాంటి ఘటనలు జరిగినపుడు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల నుంచి లోను తెచ్చుకొని వ్యాపారం నడిపిస్తున్నారు. ఫైర్ ఇంజన్ గంట తర్వాత రావడం వలన కొంత ఆలస్యంతో మంటలు త్వరగా వ్యాపించాయి 25 దుకాణాలకు అంటుకొని, 15 తోపుడు బండ్లు కాలి బూడిద అయ్యాయి. ఈ ప్రమాదంలో దుకాణం లో ఉన్న బొమ్మలు పూజ సామాగ్రి ఫర్నిచర్ వ్యాపార వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లింది. ఇదిలా ఉంటే ప్రతి నెల అమావాస్య, పౌర్ణమి రోజున స్వామివారిని దర్శించుకోవడానికి లక్ష మంది పైగా శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దర్శించుకోవడానికి, గట్టు పైన నిద్రించడానికి గట్టుపైన స్థలం చాలక గట్టు కింద కూడా భక్తులు నిద్రిస్తారు భక్తులు అదే అమావాస్య రోజున ఇలాంటి సంఘటన జరిగితే భక్తుల భద్రత పరిస్థితి ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. గతంలో స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా గట్టు పైన అగ్ని ప్రమాదం జరిగినప్పుడు పోలీస్ అధికారులు మంటలను ఆర్పడానికి శాయశక్తులా కృషి చేశారు. చెర్వుగట్టులో ప్రత్యేకంగా విద్యుత్ సరఫరాలో లోపాలను సవరించి అవసరమైన వైరింగ్ ఏర్పాటు చేసి, క్షేత్రానికి ఒక ఫైరింజన్ ని ఇప్పటికైనా ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తిసుకొని భక్తులకు అగ్ని ప్రమాదాల నుండి భద్రత కల్పించాలని కోరుతున్నారు.

# పేదలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలి

**సూర్యాపేట కలెక్టరేట్ ముందు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా**

**జిల్లా కలెక్టరేట్ ఏఓకి వినతి పత్రం అందజేత**




**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వం విద్యా,వైద్య రంగాలను బలోపేతం చేసి పేద ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య,ఉచిత వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పేదలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి విద్య, వైద్యం వంటి ప్రాథమిక హక్కులను కల్పించాలని నిర్దేశించినప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయకుండా ప్రైవేటీకరణను ప్రోత్సహించడం వల్ల పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు.జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు,జిల్లా జనరల్ ఆసుపత్రిలో వైద్యులు, స్టాఫ్ నర్సులు,పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు.అనేక ఆసుపత్రుల్లో అవసరమైన మందులు,పరీక్షల సౌకర్యాలు,ఆధునిక వైద్య పరికరాలు,రక్తనిధి,ఐసీయూ, అత్యవసర వైద్య సేవలు లేక ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్,ఫర్నిచర్, గ్రంథాలయాలు,సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత నాణ్యంగా అమలు చేసి విద్యార్థులకు పోషకాహారం అందించాలని కోరారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయడం,ప్రతి మండలంలో జనాభాకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు,మందులు ఉచితంగా అందుబాటులో ఉంచడం,జిల్లా జనరల్ ఆసుపత్రి,కోదాడ, హుజూర్‌నగర్,తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న,జె.నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్,బెల్లంకొండ సత్యనారాయణ,పల్లె వెంకట్ రెడ్డి,వట్టెపు సైదులు,దండ వెంకటరెడ్డి,మద్దెల జ్యోతి, నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,బుర్రి శ్రీరాములు,పోసనబోయిన హుస్సేన్, సిరికొండ శ్రీను,నాగటి చిన్న రాములు,వల్లపుదాసు సాయి కుమార్,నాగమణి, దేవరకొండ యాదగిరి,బూర్గుల ప్రభాకర్,మేకనబోయిన సైదమ్మ, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు,ఉప్పుల రమేష్,శేఖర్ రెడ్డి,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలో ఉద్యమకారులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు..గత ఎనిమిదిన్నరేళ్లుగా ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతోందని తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ ద్వారా ఉద్యమకారుల అభిప్రాయాలు, సూచనలు సేకరించినప్పటికీ, నిర్ణయాలను డిసెంబర్ వరకు వాయిదా వేయకుండా త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 17 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పైడిపల్లి రమేష్, కత్తి సంపత్ ,మేకల సంపత్, క్యాతరాజు సాంబమూర్తి, పున్నం రవి, గోపరాజు సాంబలక్ష్మి, సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# మొక్కల పెంపకంతో ఆరోగ్యవంతమైన జీవనం

**కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కరిమికొండ స్వప్న అశోక్**



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి లభించి ఆరోగ్యమైన జీవితం అనుభవించవచ్చునని కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కరిమికొండ స్వప్న అశోక్ అన్నారు. సోమవారం కొయ్యలగూడెం గ్రామపంచాయతి లో ఇంటిశీటికి మొక్కల పంపిణీ కార్యక్రమంను గ్రామ సర్పంచ్ కరిమికొండ స్వప్న అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడతాయని ఆమె తెలిపారు. అలాగే ప్రజలకు తడి చెత్త,పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ప్రజల చెట్లు నాటడమే కాకుండా వాటిని కంటికి రెప్పలా కాపాడి గ్రామాన్ని పర్యావరణ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ జెల్ల పవనకుమార్, వార్డ్ మెంబెర్స్ కొయ్యడా గౌతమి, రచ్చ ఉపేందర్, మాదూరి నాగభూషణం, పంచాయతి కార్యదర్శి జ్యోతి, గ్రామ ప్రజలు గుర్రం ప్రసాద్ రెడ్డి, కొయ్యాడ సురేష్ గౌడ్,బడుగు కైలాసం,బొడ్డు పరమేష్,ముషం వెంకటేశం,ఆల్మసిపేట సునీత, పర్వతల నర్సిరెడ్డి,పుర్రె రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అడ్డాగా మారిన క్యాంప్ కార్యాలయం

**బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి**

**ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం ముట్టడి యత్నం**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** బిఆర్ఎస్ నాయకుల అడ్డాగా మారిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అని బీ జే వై ఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజారెడ్డి ఆరోపించారు . సోమవారం సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి బీజేవైఎం నాయకులు యత్నించిగా పోలీస్ బలగాలు అడ్డుకున్నాయి . నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కాకుండా బీఆర్ఎస్ నాయకులకు అడ్డాగా మారిందని ఆరోపించారు. అవినీతికి పాల్పడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్‌పై ఎమ్మెల్యే కేటీఆర్ తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైస్ చైర్మన్ సందీప్ అవినీతిలో ఎమ్మెల్యేకు వాటా ఉందా? అని ప్రశ్నించారు. కేటీఆర్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లతో రాజీనామా చేయించాలన్నారు. సిరిసిల్ల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగిందన్నారు. చిన్నపాటి వర్షం వస్తేనే సిరిసిల్ల రోడ్లన్నీ డ్రైనేజీలాగా మారుతాయని అన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో తగిన విధంగా గుణపాఠం చెప్తామని హెచ్చరించారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కల్యాణలక్ష్మి చెక్కును అందచేసిన కౌన్సిలర్లు సిబ్బడి నరసింహారావు, బోరెల్లి మహేష్**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డుకు చెందిన గౌరం పద్మ కు కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కును సోమవారం వారికి అందచేసిన కౌన్సిలర్లు సిబ్బడి నరసింహారావు, బోరెల్లి మహేష్ ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళ్యాణలక్ష్మీ చెక్కును మంజూరు చేసినందుకు లబ్ధిదారులు మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారని, మంత్రి సహాయ సహకారాలతో 10వ వార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని, వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సైడ్ కాలువల, సి.సి రోడ్లు, కమ్యూనిటీ భవనాలు మంజూరు చేసుకొని పనులు జరుగుతున్నాయని, ఇంకా పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామని కౌన్సిలర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ప్రకాష్, మొట్టె శివ కుమార్, మహేష్ గౌడ్, వెంకటేష్, రాఘువేందర్ పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## అనాథ బాలికలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అండ: గురుకులంలో ప్రవేశం



మల్యాల అక్షిత ప్రతినిధి: తల్లిని కోల్పోయి అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారుల బాధ్యత తను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వీకరించి, వారి భవిష్యత్తుకు భరోసానిచ్చారు. మండలంలోని తక్కళ్ళపెల్లి గ్రామానికి చెందిన కనక శారద అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందింది. దీంతో ఆమెకు చెందిన నలుగురు ఆడపిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం స్పందించి, ఆ నలుగురిలో ఇద్దరు బాలికలను తాటిపల్లి గురుకుల పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మన అందరి బాధ్యత. తల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఈ పిల్లల ఉన్నత చదువులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో వాహనాల తనిఖీ ముమ్మరం...

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**
**లోకేశ్వరం ఎస్సై ఎల్. ప్రదీప్**



లోకేశ్వరం, జూలై 27 (అక్షిత న్యూస్) : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో నియమావళికి విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.స్పష్టమైన నంబర్ ప్లేట్లు లేని వాహనాలు,మైనర్లు వాహనాలు నడపడంపై స్థానిక ఎస్సై ప్రదీప్, ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్ ప్రదీప్, మాట్లాడుతూ.. రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. సరైన నంబర్ ప్లేట్లు లేకుండా, ఫ్యాన్సీ నంబర్లతో తిరిగే వాహనాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని కచ్చితంగా హెచ్చరించారు. తల్లిదండ్రులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి పిల్లల భవిష్యత్తును, ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వాహన పత్రాలు ఎల్లప్పుడూ దగ్గర ఉంచుకోవాలని స్పష్టం చేశారు.తనిఖీల్లో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు...

## రైతు వేదికలో గ్రామ సభ...

**పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్**






ఇటిక్యాల అక్షిత న్యూస్: ఇటిక్యాల మండలం చాగపురం గ్రామ రైతువేదికలో 28.07.2026 (మంగళవారం )ఉదయం 09:00 గంటలకు గ్రామ సభ నిర్వహించబడుతుం దని, ఈ గ్రామ సభలో ఎల్ నీనో కార్యక్రమం గురించి గ్రామ ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ తెలియజేశారు.

అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు అందరూ సకాలంలో హాజరై గ్రామసభను జయప్రదం చేయగలరని కార్యదర్శి రవి గౌడ్ తెలియజేశారు.

# నాణ్యమైన విత్తనాలను వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, అక్షిత బ్యూరో: ఖరీఫ్ సీజన్లో రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. సోమవారం నల్లబెల్లి మండలం మేడపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను జిల్లా కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు.

ఈ సందర్భంగా వివిధ రకాల విత్తనాల స్టాళ్లను సందర్శించి, వాటి నాణ్యత, అందుబాటు, వినియోగంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు గుర్తింపు పొందిన సంస్థల ద్వారా సరఫరా చేసే ధ్రువీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని సూచించారు.

విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, విత్తనాల సంచులపై ఉన్న వివరాలను పరిశీలించిన తర్వాతే వినియోగించాలని అన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలని, రైతులు ప్రభుత్వ సూచనలను పాటించి శాస్త్రీయ విధానంలో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు,నల్లబెల్లి ఏ .ఓ, రైతులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యాన రైతులు అప్రమత్తం కావాలి....!

**ఉద్యానశాఖ సూచనలు**




నిజామాబాద్, అక్షిత ప్రతినిధి: రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావం కారణంగా వర్షాలు అసమానంగా కురిసే అవకాశం ఉండటంతో ఉద్యాన పంటల రైతులు శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని ఉద్యానశాఖ సూచించింది. నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని పంటల సంరక్షణ, సూక్ష్మ నీటిపారుదల, మల్చింగ్, వర్షపు నీటి సంరక్షణ వంటి చర్యలు చేపడితే నష్టాలను తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.

**రైతులకు ముఖ్య సూచనలు**

నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలి. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల విధానాలను వినియోగించాలి. మల్చింగ్ ద్వారా నేలలో తేమను నిల్వ ఉంచాలి. వర్షపు నీటిని చెరువులు, ఫార్మ్ పాండ్లు, నీటి నిల్వ గుంటల్లో భద్రపరచాలి. ఎరువులు, పురుగుమందులను శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే వినియోగించాలి. పంటలను క్రమం తప్పకుండా పరిశీలించి తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు చేపట్టాలి. సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం ఇవ్వాలి. పండించేందుకు అనుకూలమైన ఉద్యాన పంటలు,మామిడి, టమాటా, ద్రాక్ష, దానిమ్మ, నిమ్మ, పూల పంటలతో పాటు తక్కువ నీటితో సాగు చేయగల ఇతర ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని సూచించారు.

**అక్షిత న్యూస్ సూచన**

ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపడితే పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చు. జిల్లా ఉద్యానశాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటించడం రైతులకు మేలు చేస్తుంది.

## కన్న కొడుకే శత్రువులా మారాడు

**ఉన్న ఆస్తిని లాక్కున్నాడు**
**వృద్ధాప్యంలో అరిగోసలు పడుతున్న**
**న్యాయం చేయాలని కలెక్టర్కు బాధితురాలు ఫిర్యాదు**



అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు ఆరెల్లి రాధమ్మ తన పేరుమీద ఉన్న ఇంటిని తనకు పూర్తి అవగాహన లేకుండానే పెద్ద కుమారుడు ఆరెల్లి వెంకటేశ్వర్లు తన పేరుకు రిజిస్ట్రేషన్ చేయించుకుని, అనంతరం గిఫ్ట్ డీడ్ ద్వారా తన భార్య పేరుకు బదిలీ చేశారని ఆరోపించారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో స్థానిక గ్రామానికి చెందిన వారు కాకుండా చెల్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తులను సాక్షులుగా తీసుకువచ్చారని, గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ఈ ప్రక్రియ జరిగినట్లు ఆమె పేర్కొన్నారు..

ఆస్తి బదిలీ అనంతరం తనను ఇంటి నుంచి వెళ్లిపోవాలని ఒత్తిడి చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని, కోడలు తన గొంతు పిసికి చంపేందుకు ప్రయత్నించిందని కూడా రాధమ్మ ఆరోపించారు.

సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో రాధమ్మ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు..వృద్ధాప్యంలో ప్రాణభయంతో జీవిస్తున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తన పేరుమీద ఉన్న ఇంటి రిజిస్ట్రేషన్ను రద్దు చేసి, ఆస్తి హక్కులను పునరుద్ధరించాలని, వృద్ధురాలిగా తనకు చట్టపరమైన రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు,సంబంధిత ఉన్నతాధికారులను రాధమ్మ విజ్ఞప్తి చేశారు..

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుతో లబ్ధి పొందాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షిత ప్రతినిధి , మంచిర్యాల :** ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు రైతులు వరి సాగు మినహా ప్రత్యామ్నాయ పంటల సాగు చేసి లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటివరకు తక్కువ వర్షపాతం నమోదు అయిందని, రాబోవు 3 నెలలలో కూడా ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. నీటి లభ్యతలో లోటు ఉండడంతో వరి సాగులో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి ఇబ్బంది కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. భూగర్భ జలం తక్కువగా ఉందని, రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, పప్పుధాన్యాలు, పత్తి, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి నీరు తక్కువ అవసరం ఉన్న పంటలు సాగు చేయాలని, అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు వివరించాలని తెలిపారు. మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు అందించడం జరుగుతుందని, పంట సాగుకు అనుగుణంగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు.

బెల్లంపల్లి మండలం గురజాల గ్రామంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుత ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంట రకాన్ని ఎంచుకోవాలని, తక్కువ నీటి అవసరం గల పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ఈ క్రమంలో రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు అందించడం జరుగుతుందని, రైతులు తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు పొందాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మండల తహసిల్దార్ కృష్ణతో కలిసి సందర్శించి ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల తరపున నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు అందించని వారి నుండి సేకరించి బూత్ స్థాయి అధికారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలి

### రూ.1.12 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన..

### ప్రతి కాలనీకి రోడ్లు, డ్రైనేజీలు అందించడమే లక్ష్యం..

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 31వ డివిజన్ శాయంపేట చౌరస్తా, వాసవి కాలనీలో సుమారు రూ.1.12 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రజాపాలనలో పట్టణం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించాలని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను గత పరిస్థితులతో పోల్చి బేరీజు వేసుకోవాలని సూచించారు.స్లమ్ ఏరియాలు, ఎస్సీ కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలు అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

కాజీపేట, సోమిడి, గొపాలపురం, శాయంపేట, దీన్‌దయాళ్ నగర్, సమ్మయ్యనగర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని అన్నారు. గతంలో స్మార్ట్ సిటీ నిధులు వచ్చినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించలేక పోయిన దురదృష్టకర పరిస్థితులు ఈ నగరం చూసిందని ఎమ్మెల్యే అన్నారు. ఆ నిధులను సమర్ధవంతంగా వినియోగించి ఉంటే వరంగల్ నగరం మరింత అభివృద్ధి సాధించేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు,అభిమానులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేలు బహిరంగ క్షమాపణ చెప్పాలి



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోమటిరెడ్డి బ్రదర్స్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య డిమాండ్ చేశారు.

సోమవారం చౌటుప్పల్ లక్కారంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గోషక వినయ్ కుమార్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కాసార్ల శ్రీనివాసరెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ...అన్ని కులాల ఓట్లతో 50 వేల మెజార్టీతో గెలిచిన మందుల సామెల్ దళితుల కార్డుతో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో కొత్త పంచాయతీ తీసుకువస్తున్నాడని అన్నారు. అందుకు తుంగతుర్తిలోని 66 వేల దళితుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో రాజగోపాల్ రెడ్డి దయవల్లే టికెట్ వచ్చిందని చెప్పిన సామెల్ ఈరోజు ఎవరి దయా వల్ల టికెట్ రాలేదని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఎమ్మెల్యే తప్పును కప్పిపుచ్చుకోవడం వల్ల కులం ప్రస్తావన తీసుకొస్తున్నాడని అన్నారు. నియోజకవర్గంలో నిన్ను గెలిపించిన ఏ ఒక్క దళితునికి నువ్వు పదవులు ఇచ్చావో చెప్పాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని అభివృద్ధి చేయకుండా నీ అభివృద్ధి కోసమే పాలన కొనసాగిస్తున్నావని విమర్శించారు. తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అన్యాయం జరగవద్దని అన్న రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలలో తప్పేముందో చెప్పాలని అన్నారు. మంత్రి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తే నీకు కలిగిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుని పదవినీ పెద్ద కొడుకుకి ఇచ్చినావు, రెండో కొడుకుకు కాంట్రాక్టులు కట్టబెడుతున్నావు, నీ కొడుకులు నియోజకవర్గం లోని ఏ కార్యకర్తను, నాయకుడిని ఆదుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ లో నిక్కాస్ అయిన కార్యకర్తగా పనిచేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు పదవులు ఇవ్వకుండా, కాసుల కక్కుర్తి కోసం మండల అధ్యక్ష పదవులు అమ్ముకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ గ, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్,కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యగిరీషుడి సన్నిధిలో వరుణ యాగం

### ప్రత్యేక పూజలు చేసిన ఈవో కొత్తపల్లి వెంకటయ్య




**వలిగొండ/ అక్షిత న్యూస్:** ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి, తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వలిగొండ మండలంలోని వేములకొండ లో ఉన్న మత్స్యాద్రి దేవాలయంలో సోమవారం రోజున వరుణ యాగం వైభవంగా నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య పర్యవేక్షణలో ఈ ప్రత్యేక యాగం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు, అర్చకులు వేద మంత్రోచ్ఛారణల నడుమ వరుణ దేవుడికి ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు తొలగిపోవాలని, చెరువులు, జలాశయాలు నిండాలని, వ్యవసాయానికి అనుకూలంగా విస్తారంగా వర్షాలు కురవాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సస్యశ్యామల తెలంగాణ సిద్ధించాలని సంకల్పించి ప్రార్థనలు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ గాయత్రి కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం అందజేత...

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్



చౌటుప్పల్ / అక్షిత న్యూస్: విద్యార్థుల నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి కళాశాలపై తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సురేష్ రెడ్డి ని కలిసి భారత విద్యార్థి ఫెడరేషన్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ... చౌటుప్పల్‌లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతోందని ఆరోపించారు. ప్రభుత్వం నిర్దేశించిన పరిమితికి మించి విద్యార్థులను చేర్చుకుంటూ, అనుమతించిన సీట్ల కంటే అధిక సంఖ్యలో అడ్మిషన్లు నిర్వహిస్తున్న పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా యూనిఫాం, పుస్తకాలు, ఇతర వస్తువుల పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి సుమారు □20,000 వరకు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేక తరగతుల పేరుతో కూడా విద్యార్థులపై అదనపు ఒత్తిడి, వేధింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద విద్యార్థులకు కేటాయించాల్సిన 25 శాతం ఉచిత సీట్లను కళాశాల అమలు చేయడం లేదన్నారు. అర్హులైన విద్యార్థులకు ఎలాంటి ఉచిత ప్రవేశాలు కల్పించడం లేదని ఆరోపించారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, అలాగే అధిక ఫీజుల వసూళ్లను నిలిపివేసి పేద విద్యార్థులకు చట్టబద్ధంగా 25 శాతం ఉచిత సీట్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సురవి అరవింద్, పోలేపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్తా లావణ్య పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర వస్తువుల పంపిణీ




మందమర్రి, అక్షిత ప్రతినిధి: ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మార్తా లావణ్య పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న బోడ సారయ్య కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేశారు. అనారోగ్యంతో కిడ్నీ శస్త్రచికిత్స చేయించుకున్న సారయ్య కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సొసైటీ సభ్యులు స్పందించి, మార్తా లావణ్య సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ మాట్లాడుతూ, అవసరంలో ఉన్న కుటుంబాలకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. తన పుట్టినరోజును సేవా కార్యక్రమానికి అంకితం చేసిన మార్తా లావణ్యను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్‌కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు శకినాల శంకర్, ఎండీ జావిద్ ఖాన్, పాషా, మామిడి అజయ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణాలలో స్వయం సహాయక సంఘాలను

# భాగస్వామ్యులను చేయాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత





ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో: భూగర్భ జల నీటిమట్టాన్ని పెంపొందించే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం తో కలిసి ఎల్ నినో ప్రభావం, ఫారం పాండ్, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణాలు, వారికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు, విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ అంశాలపై సెర్ప్ ఎ పి ఎం లు, సామాజిక సమన్వయకర్తలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ నినో ప్రభావం కారణంగా లోటు వర్షపాతం ఉందని, కరువును ఎదుర్కోవాలంటే ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకిపోయేలా ఇంకుడు గుంతలు, ఫారం పాండ్, సామాజిక ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలను వి బి జి రామ్ జి పథకం క్రింద యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేసి ఎక్కువమంది కూలీలు పనులకు వచ్చేలా దిష్టి సారించాలని తెలిపారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని, కూరగాయల సాగు, పప్పుధాన్యాలు పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆగస్టు 15వ తేదీలోగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో చదివే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు అందించాలని, నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వి. ఓ. క్రింద 15 సంఘాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, నూతన సభ్యులను చేర్పించి నూతన సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తనమేళాను సందర్శించి విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. లోటు వర్షపాతం వల్ల రైతులకు వరికి బదులు ఆరుతడి పంటలు, కూరగాయల సాగు, పప్పుధాన్యాల సాగు చేసేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు వివరించాలని తెలిపారు. వరి సాగు చేసి నష్టపోయే బదులు పప్పు ధాన్యాల పంటలు సాగు ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి మిలింద్, సెర్ప్ ఎ పి ఎం లు, సి సి లు తదితరులు పాల్గొ న్నారు.

# కలహాల కాపురం ఇంకెన్నాళ్లు?

### భూపాలపల్లి బీఆర్ఎస్‌లో 'ఎవరిది పైచేయి?'

### సీటు మాదే అంటూ వస్తున్న ప్రకటనలతో రగులుతున్న ఆధిపత్య పోరు..

### రెండు వర్గాలుగా చీలిన కేడర్.. ఎవరి మాట ఫైనల్?

### పోటా పోటీ ప్రకటనలతో పొలిటికల్ హీట్ పెంచుతున్న బీఆర్ఎస్ నాయకులు




అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ రాజకీయాలు రోజురోజుకూ ఆసక్తికర మలుపులుతిరుగుతున్నాయి. అధికార పార్టీగా ఉన్నప్పుడు ప్రత్యర్థులను ఎదుర్కొన్న గులాబీ పార్టీ.. ఇప్పుడు సొంత పార్టీలోనే ఆధిపత్య పోరుతో సతమతమవుతోంది. ఒకవైపు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి వర్గం, మరోవైపు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్గం..వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ తమ నాయకుడికే దక్కుతుందంటూ బహిరంగంగా ప్రకటించుకోవడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది.

ఆదివారం మాజీ స్పీకర్ క్యాంపు కార్యాలయం ఒక్కసారిగా రాజకీయ కేంద్రంగా మారింది. పెద్ద సంఖ్యలో అనుచరులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య జరిగిన సమావేశంలో సిరికొండ ప్రశాంత్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా మధుసూదనాచారే పోటీ చేస్తారని, "బ్రహ్మదేవుడు దిగివచ్చి నిర్ణయం మార్చుకోమన్నా మారేది లేదు" అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీలో కొత్త చర్చకు తెరలేపాయి. ఈ ప్రకటనతో చారి వర్గం తమ రాజకీయ వ్యూహాన్ని బహిరంగంగా వెల్లడించినట్లైంది..

ఈ వ్యాఖ్యలకు మరుసటి రోజే గండ్ర వెంకటరమణారెడ్డి వర్గం కౌంటర్ ఇచ్చింది. మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆ వర్గం నాయకులు..గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి పేరును ప్రకటించారని గుర్తు చేశారు. కార్యకర్తలను అయోమయానికి గురిచేసే ప్రకటనలు చేయొద్దని మధుసూదనాచారి వర్గానికి హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడితో వివాదం ఆగలేదు. ఇరువర్గాల నాయకులు సోషల్ మీడియాలో ఒకరికి ఒకరు మద్దతుగా వీడియోలు,పోస్టులు విడుదల చేస్తూ తమ బలం చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రాజకీయ పోరు సోషల్ మీడియాకూ చేరింది. ఎవరి వీడియో చూసినా తమ నాయకుడే అభ్యర్థి అనే ప్రచారమే కనిపిస్తోంది.

ఈ పరిణామాల మధ్య తీవ్రంగా నష్టపోతున్నది మాత్రం సాధారణ కార్యకర్తే. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు బలమైన నాయకులు తమ తమ వర్గాలతో ముందుకెళ్తుండటంతో కేడర్ రెండు వర్గాలుగా విడిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఎవరికి మద్దతు ఇవ్వాలి? ఎవరిని అనుసరించాలి? చివరకు పార్టీ నిర్ణయం ఏమిటి? అనే సందిగ్ధంలో చాలామంది నాయకులు, కార్యకర్తలు ఉన్నట్లు తెలుస్తోంది.

మరో ఆసక్తికర అంశం ఏమిటంటే..పార్టీకి అధికారిక కార్యాలయం ఉన్నప్పటికీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచే రాజకీయ కార్యకలాపాలు నిర్వహించడం కూడా చర్చనీయాంశమైంది. దీనిని కూడా ఇరువర్గాల మధ్య ఉన్న దూరానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

భూపాలపల్లిలో బీఆర్ఎస్ భవిష్యత్తు ఇద్దరు నాయకుల రాజకీయ నిర్ణయాలపై ఆధారపడి ఉందని కార్యకర్తలు భావిస్తున్నారు. వ్యక్తిగత ఆధిపత్యాన్ని పక్కనబెట్టి పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మధుసూదనాచారి, గండ్ర వెంకటరమణారెడ్డి కలిసి పనిచేస్తేనే గులాబీ పార్టీకి మళ్లీ బలం చేకూరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు..

# షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ పనులు షురూ..

**పరిగి రోడ్డు పోచమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన విస్తరణ పనులు**

**షాద్‌నగర్ ఆర్డీవో, ఏసీపీ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో నేతృత్వంలో ఆక్రమణల తొలగింపు**

**తొలివిడతగా రోడ్డుకు ఇరువైపులా 50 అడుగుల పరిధిలో ఆక్రమణలు తొలగింపు**

**స్వచ్ఛందంగా సహకరిస్తున్న వ్యాపారులు..**

**మరికొందరు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి**

**చౌరస్తా విస్తరణతో వాహనదారుల్లో హర్షం**





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్‌నగర్ పట్టణ చౌరస్తా విస్తరణకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. వాహనదారుల నిరీక్షణకు తెరపడగా.. రహదారి విస్తరణ కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరి కాంక్ష నెరవేరినట్లయింది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో చౌరస్తా విస్తరణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆర్డీవో సరిత, ఏసీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి, మండల తహసిల్దార్ నాగయ్య, సిఐ సీతారాం ఆధ్వర్యంలో అధికారులు, పోలీసులు కలిసి విస్తరణ పనులను చేపట్టారు. మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్తు, ఆర్ అండ్ బి తదితర శాఖలకు చెందిన అధికారులు ఈ కూల్చివేతల కార్యక్రమంలో పాల్గొంటున్నారు. స్థానిక పరిగి రోడ్డులోని పోచమ్మ ఆలయం నుంచి విస్తరణ పనులను ప్రారంభించారు. జేసీబీల సహాయంతో రోడ్డుకు ఇరువైపులా 50 అడుగుల పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించే ప్రక్రియను అధికారులు చేపట్టారు. పట్టణంలోని నలువైపులా ఉన్న ఆక్రమణలను దశలవారీగా తొలగిస్తూ.. చివరగా ప్రధాన పట్టణ కూడలిలోని ఆక్రమణలను కూడా తొలగించి చౌరస్తాను విస్తరించాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. విస్తరణ పనులకు శ్రీకారం చుట్టడంతో పలువురు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరిస్తూ తమ దుకాణాల ముందు ఉన్న ఆక్రమణలను తొలగించుకుంటున్నారు. అయితే మరికొందరు వ్యాపారులు తమకు కొంత సమయం ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు. అందరి సహకారంతో విస్తరణ పనులను పూర్తిచేయాలని అధికారులు భావిస్తున్నారు.

మరోవైపు చౌరస్తా విస్తరణ పనులు ప్రారంభం కావడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ కల ఇప్పుడు నెరవేరుతోందని, చౌరస్తా విస్తరణ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

**ఈనాటి లక్ష్యం.. ఏనాటిదో..**

షాద్‌నగర్ పట్టణ కూడలిని విస్తరించాలనే లక్ష్యం ఈనాటిది కాదు. షాద్‌నగర్ జాతీయ రహదారి బైపాస్ ఏర్పాటు చేసినప్పటి నుంచే పట్టణ కూడలి విస్తరణపై ప్రతిపాదనలు ఉన్నాయి. గతంలో ఎమ్మెల్యే శంకర్రావు పట్టణ కూడలి విస్తరణతో పాటు పట్టణం మీదుగా ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినప్పటికీ, అప్పట్లో వ్యాపారులు అంగీకరించకపోవడంతో ఆ ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. అనంతరం గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కూడా కొత్తూరు నుంచి షాద్‌నగర్ వరకు పాత జాతీయ రహదారి విస్తరణ సమయంలో పట్టణ కూడలి విస్తరణ ప్రతిపాదనను తెచ్చారు. అయితే వ్యాపారుల అభ్యంతరాలతో ఆ ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చలేదు. పట్టణ కూడలి నుంచి అన్నారం వరకు రహదారి పనులు పూర్తికాకపోవడానికి కూడా ఈ సమస్య ఒక కారణంగా మారింది.

వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పాత జాతీయ రహదారి విస్తరణతో పాటు పట్టణ కూడలి విస్తరణకు కూడా ప్రతిపాదనలు తీసుకొచ్చారు. అయితే దాదాపు ఏడాదిన్నర కాలంగా ఈ ప్రతిపాదన కొనసాగుతున్నప్పటికీ వ్యాపారుల అభ్యంతరాలు, ఒత్తిళ్ల కారణంగా పనులు ముందుకు సాగలేదు.

ఇటీవల కాలంలో పట్టణ కూడలిలో చోటుచేసుకున్న వరుస రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో వాహనదారుల నుంచి చౌరస్తా విస్తరణకు డిమాండ్లు పెరిగాయి. పలువురు వాహనదారులు, ప్రజలు ఆందోళనలు కూడా నిర్వహించారు. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనైనా చౌరస్తా విస్తరణ చేపట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. ఇటీవల ఆర్డీవో సరిత మున్సిపాలిటీలో నిర్వహించిన సమావేశంలో విస్తరణకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవడంతో సమస్య ఒక కొలిక్కి వచ్చింది.

తాజాగా సోమవారం విస్తరణ పనులు ప్రారంభం కావడంతో ఈసారి చౌరస్తా విస్తరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందనే నమ్మకం వాహనదారులు, పట్టణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పట్టణ కూడలి విస్తరణ పూర్తయితే షాద్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

## సరిహద్దు గ్రామాల్లో నిషేధిత దేశీ దారూ దందా..?

# ఎక్సైజ్ నిఘా ఎక్కడ..!

**మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి అక్రమ రవాణాపై స్థానికుల ఆరోపణలు**

**ఇరుగాం--నందపహాడ్--సేవాదాస్ నగర్ కేంద్రంగా విక్రయాలు జరుగుతున్నాయన్న విమర్శలు**

**రాష్ట్ర విజిలెన్స్‌తో ఆకస్మిక దాడులు నిర్వహించాలని ప్రజల డిమాండ్**







**నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 27:** మహారాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్న తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో నిషేధిత దేశీ దారూ అక్రమ రవాణా, విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కుబీర్ మండల సరిహద్దు గ్రామాల్లో ఈ అక్రమ వ్యాపారం నిరాటంకంగా సాగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ జిల్లా ఇస్లాపూర్, భోకర్, తాలూకాలకు చెందిన అందబోరి, శివుని, అప్పారావుపేట్, తొట్టంబ, వాసి, నిక్లీ, పాలజ్, దివసి, రాటి తదితర గ్రామాల నుంచి నిషేధిత దేశీ దారూను తెలంగాణలోని నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ఇరుగాం, నందపహాడ్, సేవాదాస్ నగర్ తదితర గ్రామాలకు తరలించి అక్రమంగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై భైంసా డివిజన్ ఎక్సైజ్ శాఖ తగిన స్థాయిలో నిఘా పెట్టడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అక్రమ విక్రయాలపై పలుమార్లు సమాచారం అందించినప్పటికీ, అధికారులు దాడులు నిర్వహించేలోపే సంబంధిత వ్యక్తులు అప్రమత్తమై దుకాణాలను మూసివేసి ఆధారాలను తొలగిస్తున్నారని వారు చెబుతున్నారు. దీంతో దాడుల సమాచారం ముందుగానే లీక్ అవుతోందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం వ్యాపారం కొనసాగుతుండటంతో యువత ఆరోగ్యం, గ్రామీణ శాంతిభద్రతలు, కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం పడుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిషేధిత మద్యం విక్రయాల వల్ల ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని సామాజికవేత్తలు కూడా సూచిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో స్థానిక ఎక్సైజ్, పోలీసు అధికారులపై మాత్రమే ఆధారపడకుండా, రాష్ట్ర విజిలెన్స్ మరియు ఉన్నతస్థాయి ప్రత్యేక బృందాలు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక దాడులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నగర పాలక సంస్థ ప్రజావాణికి 21దరఖాస్తులు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతిలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది.నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్ నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. నగరపాలక సంస్థలో గల ఇంజనీరింగ్ 5, టౌన్ ప్లానింగ్ 11, రెవెన్యూ 1, సానిటేషన్ 3, ఇందిరమ్మ 1 చొప్పున మొత్తం 21ధరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగం నుండి ఆక్రమణల తొలగింపు, అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్స్, ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ సమస్యలు, రెవెన్యూ విభాగం నుండి టాక్స్ రివిజన్, న్యూ ప్రాపర్టీ, నల్లా కనెక్షన్, వాటర్ సమస్య, ఇందిరమ్మ తదితర సంబంధించి అంశాల పరిష్కారంపై ఆర్జీలు రావడం జరిగింది. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని సెక్షన్ల వారిగా అధికారులకు ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో డిసిపి బషీరొద్దిన్, సూపరింటెండెంట్లు షాహిదా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సకాలంలో వర్షాలు కురిసి, ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కనీ నరసింహులు**

**సకాలంలో వర్షాలు కురవాలని జానంపేటలో వరుణ యాగం**





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** సకాలంలో వర్షాలు కురిసి, ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు సోమవారం జానంపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వరుణ యాగాన్ని ప్రారంభించారు.

ప్రకృతి ప్రకోపం కారణంగా కాలం దాటిపోతున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు, ప్రజలు తాగునీరు, సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బక్కని నర్సింహులు తెలిపారు. ఈ కష్టాల నుంచి ప్రజలకు విముక్తి కలగాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, జలాశయాలు నిండాలని ఆకాంక్షిస్తూ వరుణ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ యాగంలో మాజీ ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, ప్రముఖ వ్యాపారవేత్త సాయిశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వరుణ యాగం ఉద్దేశం: సకాలంలో వర్షాలు కురవడం, చెరువులు, జలాశయాలు నిండడం, రైతులకు సాగునీరు అందుబాటులోకి రావడం, ప్రజలకు తాగునీటి సమస్యలు తొలగి సుఖసంతోషాలతో జీవించేలా ప్రకృతి అనుకూలంగా ఉండాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తూ ఈ యాగాన్ని నిర్వహించారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

మంగళవారం |28| జూలై| 2026

## ఆర్ఓబి పనులు మరింత వేగవంతం చేయండి

**సర్వీస్ రోడ్లు, భూసేకరణతో పాటు అనుబంధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ --చొప్పదండి ప్రధాన రహదారిపై తీగలగుట్టపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓబి నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతి, ఇప్పటికే పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులపై ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు నాలుగు వైపులా నిర్మించాల్సిన సర్వీస్ రోడ్లు, భూసేకరణ ప్రక్రియ, డ్రైనేజీ, ఇతర అనుబంధ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించాలని, పనుల నాణ్యతలో రాజీ పడొద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని, నిర్మాణ ప్రాంతంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణం ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, వాటి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన రెవెన్యూ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఆర్ఓబి పూర్తయితే కరీంనగర్--చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు రైల్వే గేటు వద్ద ఏర్పడే నిరీక్షణకు ముగింపు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. నిర్మాణ పనుల అమలులో ఎదురయ్యే సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించిన కలెక్టర్, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, డీఈ కిరణ్, ఏఈ మధు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## ఉపాధి హామీ పనులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి...

**సర్పంచ్ వెంకటమ్మ**



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి:** గరిడేపల్లి మండల పరిధిలోని గరిడేపల్లి గ్రామసభలో ఉపాధి హామీ పథకం పనులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య కోరారు సోమవారం గరిడేపల్లి గ్రామపంచాయతీలో 2025 -26 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులకు 65 లక్షల రూపాయల పనులపై నిర్వహించిన సోషల్ ఆడిట్ గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని వి బి జి రాంజీగా ఈ పథకం ద్వారా నీటి కుంటలు ఇంకుడు గుంతలు ఫారంపాండ్స్ నీటి నిల్వ పనులకు అవకాశం కల్పిస్తుంది అన్నారు ప్రజలు ఈ పనులను నిర్వహించుకోవాలని అవసరమైన వారు గ్రామపంచాయతీలో దరఖాస్తులు సమర్పించాని కోరారు గ్రామంలో వస్తున్న పింఛన్ల పై కూడా ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు ఇందిరమ్మ ఇండ్లకు కూడా ఉపాధిహామీ పథకం ద్వారానే ప్రభుత్వం 39 వేల రూపాయలు అందిస్తుంది అన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా గ్రామంలో 10 రోజులపాటు నిర్వహించిన ఆడిట్ పై ఆడిటర్లు తాము సేకరించిన సమాచారాన్ని గ్రామ సభకు తెలియజేశారు కార్యక్రమంలో డిఆర్పి సురేష్. ఉపసర్పంచ్ మాతంగి సంజీవ. పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు. టి ఏ శిరీష. ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత. వార్డ్ మెంబర్లు అంగన్వాడి ఆశ కార్యకర్తలు. వీవోఏ.లు గ్రామస్తులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీలో సిబ్బంది కొరతపై ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్


గ్రామ పంచాయతి కార్యాలయం - మద్దులపల్లి

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ లో సిబ్బంది కొరత కారణంగా గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ సర్పంచ్ సరిత సోమవారం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో తగిన సిబ్బంది లేకపోవడంతో రోజువారీ పనులను సమర్థవంతంగా నిర్వహించడం కష్టంగా మారిందన్నారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త సేకరణ, కాలువల శుభ్రపరిచే పనులు చేపట్టడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

అలాగే గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు డ్రైవర్ లేకపోవడంతో చెత్త తరలింపు, పారిశుద్ధ్య పనులు సకాలంలో ని ర్వహించలేకపోతున్నామని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బందిని, ట్రాక్టర్ డ్రైవర్‌ను వెంటనే నియమించి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు..

## ఎంజేపీ పాఠశాల సీట్ల కేటాయింపుపై వివాదం..?

**విచారణకు ఏబీవీపీ డిమాండ్**




**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో 9వ తరగతి సహా ఇతర తరగతుల సీట్ల కేటాయింపుపై వివాదం నెలకొంది. ప్రవేశ పరీక్ష రాయకుండానే కొందరు విద్యార్థులకు సీట్లు కేటాయించారనే ఆరోపణల నేపథ్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) సోమవారం పాఠశాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించింది.

ఈ సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రవేశ పరీక్ష రాసి కూడా ఎంతో మంది విద్యార్థులు సీట్లు కోల్పోయారని, అలాంటి పరిస్థితుల్లో పరీక్ష రాయకుండానే ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ఆధారంగా సీట్లు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుండటం తీవ్ర అనుమానాలకు తావిస్తోందని అన్నారు. పాఠశాలలో ఖాళీ సీట్లు ఉంటే నిబంధనల ప్రకారం బ్యాక్‌లాగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించి అర్హులైన విద్యార్థులకు అవకాశం కల్పించాల్సి ఉండగా, ఆ ప్రక్రియను పక్కనపెట్టి సీట్లు కేటాయించినట్లయితే అది నిబంధనలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక విచారణ కమిటీని నియమించి వాస్తవాలను వెలికితీయాలని, సీట్ల కేటాయింపుల పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల నిధుల వినియోగంపైనా సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సన్నీ, వితేష్, వంశీ తదితర ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు జలసిరి పనులు పూర్తి చేయాలి....!

**అదనపు కలెక్టర్ భుజంగరావు**



**నిజామాబాద్,అక్షిత ప్రతినిధి:** ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లాలోని ప్రతి గ్రామంలో "జలసిరి" కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేసి, ఆగస్టు 15లోపు అన్ని పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వి. భుజంగరావు అధికారులను ఆదేశించారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూలై 28న అన్ని మండలాల్లో మండల స్థాయి సభలు, 29, 30 తేదీల్లో గ్రామసభలు నిర్వహించి ఎల్-నినో ప్రభావం, జల సంరక్షణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

వీబీజీ రామ్-జీ పథకం కింద ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి వర్షపు నీటిని భద్రపరచడంతో పాటు జాబ్ కార్డు కలిగిన కూలీలకు పెద్దఎత్తున ఉపాధి కల్పించాలని అన్నారు.

ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో రోజుకు సగటున 60 మందికి ఉపాధి కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భూగర్భ జలాల పెంపునకు జలసిరి కార్యక్రమాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు.

అదేవిధంగా వీ.ఓ భవనాల నిర్మాణ పనులను నవంబర్ 15లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.